స్పైనల్ మస్కులర్ ఆట్రోఫీపై అవగాహన రన్

జెండా ఊపి '5కే, 10కే రన్'ను ప్రారంభిస్తున్న ప్రముఖులు

కొండాపూర్, ఆగస్టు 4: స్పైనల్ మస్కులర్ ఆట్రోఫీపై అవగాహన పెంచేందుకు ఆదివారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం వద్ద క్యూర్ ఎస్ఎమ్ఏ ఇండియా స్వచ్ఛంద సంస్థ 'రన్/రైడ్ ఫర్ ఎస్ఎమ్ఏ' పేరిట 5కే, 10కే అవగాహన రన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జోనల్ ఆఫీస్ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ డాక్టర్ ఏ.రాంకిషన్ ముఖ్య అతిథిగా హాజరై రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ సీనియర్ పీడియాట్రిషియన్ కన్సల్టెంట్ డాక్టర్ రాధాదేవి, ఫార్మాస్యూటికల్, బయోటెక్, క్లినికల్ రీసెర్చ్ సంస్థల సలహాదారు మారుతి సాయి, అర్చన సురేష్, ఏవీకే మోహన్‌లతో కలిసి జెండా ఊపి బైస్కిల్ రైడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెన్నెముక కండరాల క్షీణత వంటి అరుదైన పరిస్థితులను పరిష్కరించడంలో ఫార్మాస్యూటికల్ కంపెనీలు సహకరించాలన్నారు. స్పైనల్ మస్కులర్ ఆట్రోఫీపై ప్రజల్లో తగిన అవగాహన కల్పించేందుకు ఈ రన్/రైడ్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. అత్యాచారం

పోలీసుల ఎదుట లొంగినట్టే లొంగి.. నిందితుడి పరార్

బేగంపేట్, ఆగస్టు 4: పెళ్లి చేసుకుంటానని ఓ మహిళను నమ్మించి అత్యాచారానికి పాల్పడ్డాడు ఓ కామాంధుడు. బేగంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనా వివరాలు పోలీసుల ప్రకారం, అనంతపురం జిల్లాకు చెందిన మహిళ(34) బేగంపేట్‌లోని ఓ ఐటీ శిక్షణ సంస్థలో శిక్షణ తరగతులకు హాజరవుతుంది. అదే సంస్థలోనే శిక్షణ పొందుతున్న కేవీ సంతోష్ చైతన్య కూడా శిక్షణ పొందుతున్నాడు. బాధితురాలు అద్దెకుంటున్న ఇంట్లో వర్షం కురుస్తుండటంతో బేగంపేట్‌లో మరో ఇంటి కోసం వెతుకుంది. ఈ క్రమంలో సంతోష్ చైతన్య తనకు తల్లి సోదరీలు ఉన్నారని, వీరి సహాయంతో ఇల్లు చూసి పెడతానని ఆ మహిళను నమ్మించాడు. అతని మాటలు నమ్మిన ఆ మహిళ ఈ జూన్ ఐదో తేదీన సంతోష్ చైతన్య ఇంటికి వెళ్లింది. అక్కడ సంతోష్ చైతన్య చెప్పినట్టుగా తల్లి సోదరి లేకపోవడంతో వారు ఎక్కడా అని ఆ మహిళ ప్రశ్నించింది. సమాధానం చెప్పకుంటా ఆ మహిళను ఇంట్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. పెళ్లి చేసుకుంటానని చెప్పి తనతో ఓ ఐదు రోజులు తన ఇంట్లోనే ఉంచుకున్నాడు. తర్వాత పెళ్లి గురించి ప్రస్తావించగా తప్పించుకొని తిరుగుతున్నాడు. బాధితురాలు జూలై 11వ తేదీన షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టిన షీ టీం పోలీసులకు కూడా ఆ మహిళను పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. దీంతో షీ టీం పోలీసులు ఈ కేసును బేగంపేట్ పోలీసులకు బదిలీ చేశారు. తదుపరి బేగంపేట్ పోలీసుల ముందు పెళ్లి చేసుకుంటానని లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చాడు. అనంతరం, బయటకు వచ్చి కనిపించకుండా పోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-326042

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 20/07 - చార్‌ధాం 14 క్షేత్రాలు రూ. 30 వేలు; 02/09 - కార్తీకంలో కాశీ 14 క్షేత్రాలు స్లీపర్ బస్ యాత్ర రూ. 25 వేలు; 25/09 - రామేశ్వరం 22 క్షేత్రాలు రూ. 18,500/-. Ph: 9908844377. NT-332607

OLD AGE HOME

★త్రినేత్ర హోంకేర్: వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను, వంట/ఇంటి పని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటివద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. Ph: 7396857799 / 7396753377. NT-325772

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★DTCP RERA Approved ఓపెన్ ప్లాట్స్ నియర్ యాదాద్రి, ఆలేరు, కొలనుపాక, జస్ట్ 6 లక్షలు మాత్రమే. రిసార్ట్స్ మెంబర్‌షిప్ ఫ్రీ. 6304274859. NT-339533

★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

PLOT FOR SALE

★Farm Plot at Kolanupaka Yadadri for 3,499/- per Sq.yrd. with Agarwood Plantation, High Return of 40 Lakhs on Plantation. Site visit: 9515109111. NT-332606

FLAT FOR SALE

★2BHK Flat 1184 Sq.Ft., W/F, 2nd Floor with Interior, Meerpet to Almasguda Main Road, Before Almasguda Kaman Main Road. Ph: 6304058779. NT-332562

HOUSES AND FLATS

★Independent House for Sale at Banjara Hills, Gated Come. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155. NT-326284

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899. NT-325783-All

CHANGE OF NAME

★I, Parupalli Prasanna Laxmi W/o P. Anil, R/o H No: 11-13-1113/2/G4, Sri Tirumula Arcade, Dwaraka Nagar, Kothapet, R.R dist -35, have changed my name from Parupalli Prasanna Laxmi to Jaladi Prasanna Laxmi D/o Jaladi Ramakrishnaiah NT-331658

★I, "KANIVETEA SURENDER" (Old Name), R/o. H.No. 10-1-92/3-2 and 6B, Janaki Enclave, 2nd Floor Nr. E-Seva Lingojiguda, Saroornagar, R.R. Dist, 500035, T.S. Changed my name as "KANIVETA SURENDER" (New Name) NT-332566

LOST

★I, Kaushika Boligarla D/o. B. Venkateswara Rao R/o H.No.6-67, Road No.3, Sri Durga Estates, Deepthisree Nagar, Madinaguda, Miyapur, R.R Dist, T.S-049, I lost my Passport No:H8393161 While I was house shifting from Deepthisree Nagar to Miyapur, if any Found Pls Call: 7702138850. NT-331221

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంబంధిత వాళ్లను... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 40-1-483, 17, 18 & 19, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34.
Cell: 9848077857
బషీర్‌బాగ్, మెహిదీపట్నం : 9182777126
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
ఉప్పల్, తార్నాక : 9182777806
ఎల్.బి.నగర్, సంతోష్‌నగర్ : 9182777204
మల్కాజిగిరి, E.C.I.L.: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

పారిశుధ్యం కొరవడి నగరం రోజు రోజుకు దుర్గంధమయంగా మారుతోంది. అందుకు పైన కన్పిస్తున్న దృశ్యాలే నిదర్శనం. మొదటి దృశ్యం:- షేక్‌పేట ఓయూ కాలనీ నుంచి మణికొండ (బీమాస్ హోటల్) వైపునకు వెళ్లే మార్గం. రెండోది సమీపంలోని కనకదుర్గా మాత ఆలయం నుంచి పంచవటి కాలనీకి వెళ్లే మార్గం. పాలక వర్గం రోజు వారి చెత్తను తరలించక, వీధులలో దుర్గంధం పేరుకుపోయింది. పాలకులు, అధికారులకు ప్రజారోగ్యంపై పట్టింపేది?

గ్రేటర్‌లో ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ల విస్తరణ

- నిరంతరం విద్యుత్ సరఫరా చేసే వ్యవస్థకు కార్యాచరణ
- 10 సర్కిళ్లలో 213 ఎఫ్ఓసీలు
- క్షేత్ర స్థాయిలో సత్వర పరిష్కారమే ఏకైక లక్ష్యం

సిటీబ్యూరో, ఆగస్టు 4(నమస్తే తెలంగాణ): అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందించేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్ర స్థాయిలో తలెత్తే విద్యుత్ అంతరయాలను సత్వరమే పరిష్కరించే ఫ్యూజ్ ఆఫ్ కాల్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. గ్రేటర్ పరిధిలో ఉన్న మొత్తం 10 సర్కిళ్లలోని ప్రతి సెక్షన్‌కు ఒక ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ ఉండేలా ప్రత్యేక సిబ్బందిని నియమిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగిన వెంటనే సత్వర మరమతులకు చేపట్టేందుకు ఏర్పాటు చేసిన ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసీ) వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. విద్యుత్ సరఫరాలో వచ్చే ఫిర్యాదులను అతి తక్కువ కాలంలో పరిష్కరించేందుకు ఇప్పటి వరకు 213 ఎఫ్ఓసీలను ఏర్పాటు చేశారు. ప్రతి ఎఫ్ఓసీ ఒక వాహనాన్ని (ఆటో రిక్షా) అందులో ఇద్దరు చొప్పున ఎలక్ట్రికల్ నిపుణులు ఉంచి, మరమ్మతు చేయిస్తున్నారు. వీటి పనితీరు మెరుగ్గా ఉండేందుకు ఆయా ఆటోరిక్షాల్లో జీపీఎస్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ కంట్రోల్ రూమ్ నుంచే పర్యవేక్షణ చేసే వ్యవస్థను రూపొందించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో 1912 కాల్ సెంటర్, ఎఫ్ఓసీల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో అత్యాధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నారు. విద్యుత్ కంట్రోల్ రూమ్‌లో 74 మంది సుశిక్షత ఆపరేటర్లు 24/7 అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దడం జరిగిందని, ఈ అధునాతన కాల్ సెంటర్ ద్వారా ఒకేసారి 400 కాల్స్‌ను అందుకునే సామర్థ్యం ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

పతంజలిలో ఆరోగ్య దివస్

పతంజలి యోగపీఠంలో ఆచార్య బాలకృష్ణ జన్మదినం పురస్కరించుకుని ఆరోగ్య దివస్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యకర సమాజం కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఫ్రీ హెల్త్ క్యాంప్‌లో 887 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కళ్ళద్దాలు, 412 మందికి ఉచిత దంత వైద్యం అందించి, డెంటల్ కిట్లతో పాటు ఔషధ గుణాలున్న వన మూలికలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సనాతన యోగా పీఠ్‌కు సంబంధించిన అన్ని ప్రాజెక్ట్‌ల సాధువులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. – జూబ్లీహిల్స్, ఆగస్టు 4

మనస్సును తేలికపర్చే గుళిక.. సంగీతం

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

చిక్కడపల్లి, ఆగస్టు 4: సంగీతం మనసును తేలికపర్చడమే కాదు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కోలుకునేలా చేస్తుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. జాతీయ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాల మురళీకృష్ణ 94 జయంత్యుత్సవాల సందర్భంగా సంగీత కార్యక్రమమాన్ని ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జస్టిస్ రాధారాణి హాజరై మాట్లాడారు. సంగీతానికి మన భావోద్వేగాలు, ప్రవర్తన, సంభాషణపై సానుకూలంగా ప్రభావం చూపుతుందన్నారు. మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు మంచి సంగీతాన్ని వినాలని సూచించారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధ కర్ణాటక శాస్త్రీయ సంగీత విద్వాంసులు కళారత్న డీవీ మోహనకృష్ణ గాన రవళి సంగీత, సాంస్కృతిక మధుర గీతాలాపన అద్భుతంగా సాగిందన్నారు. సంఘం జాతీయ అధ్యక్షుడు ఎల్వీ చెన్నారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశ్రాంత అదనపు రవాణా కమిషనర్ సీఎల్ఎన్ గాంధీ, ఆలిండియా రేడియో స్టేషన్ డైరెక్టర్ విష్ణుభట్ల ఉదయ్ శంకర్, ప్రముఖ డాక్టర్ రంగయ్య, వి.సత్యనారాయణ, ఎం.ప్రభాకర్ రావు, వినయ్ కుమార్, వంశీ రామరాజు, భరత్, కె.నర్సింహారావు పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్‌పై కామెంట్స్ కేసులో..

వినయ్ కుమార్‌కు బెయిల్

నాంపల్లి కోర్టులు, అగస్టు 4(నమస్తే తెలంగాణ): అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సోషల్ మీడియాలో వచ్చిన కామెంట్స్ పట్ల ఓఎస్డీ వెంకటేష్ ఫిర్యాదు చేశారు. ఈ ప్రకారం, సైబర్ క్రైం పోలీసులు కేసును నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపర్చారు. ఈ కేసులో నిందితుడు వినయ్ కుమార్‌కు బెయిల్ మంజూరు చేస్తూ 12వ అదనపు చీఫ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఈశ్వరయ్య ఉత్తర్వులు జారీ చేశారు. పదివేల చొప్పున ఇద్దరి జమానత్‌లను కోర్టుకు సమర్పించాలని ఉత్తర్వులో పేర్కొంది. సైబర్ క్రైం పోలీసులు జోడించిన సెక్షన్లన్నీ ఏడేండ్ల లోపువేనని, 41-ఏ కింద నోటీసులు జారీ చేయలేదని నిందితుడి తరపు న్యాయవాదులు జక్కుల లక్ష్మణ్, లలితారెడ్డి కోర్టుకు వాదనల్ని వినిపించారు. నిందితుడు నేరుగా సోషల్ మీడియాలో పోస్టు చేయలేదని, ఇతరులు పోస్టు చేసిన కామెంట్స్‌ను ఫార్వర్డ్ చేశాడన్నారు. నిందితుల తరపు న్యాయవాదుల వాదనల్ని ఏకీభవించిన కోర్టు షరతులు విధించి బెయిల్ మంజూరు చేసి విడుదల చేసింది. కోర్టు తీర్పుతో పోలీసులకు చుక్కెదురైందని, న్యాయం గెలిచిందని న్యాయవాదులు, నిందితుడి తరపు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్టీఆర్ జర్నలిస్టు పురస్కారం కొమ్మినేనికి ప్రదానం

సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావును ఎన్టీఆర్ అవార్డుతో సత్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, ఆగస్టు 4: నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను పురస్కరించుకొని సీతాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావుకు ఎన్టీఆర్ జర్నలిస్ట్ అవార్డు - 2024ను రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదివారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ విశ్లేషకులు ప్రసాద్, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీపార్వతి, సీతాని ట్రస్టు డైరెక్టర్ రాణి విచ్చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రీనివాస్‌కు ఎన్టీఆర్ జర్నలిస్టు అవార్డును అందజేశారు. అనంతరం, వక్తల చేతుల మీదుగా అక్షరాంజలి మాస పత్రికను ఆవిష్కరించారు.

మానూలో జష్న్-ఏ-ఆదాబ్ కల్చరల్ కార్వాన్ విరాసత్

కొండాపూర్, ఆగస్టు 4: గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మానూ)లో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ (జీఓఐ), పర్యాటక మంత్రిత్వ శాఖల సహకారంతో ఏర్పాటు చేసిన సాహిత్యోత్సవ్ జష్న్ -ఏ- ఆదాబ్ కల్చరల్ కార్వాన్ విరాసత్ సందడిగా సాగింది. మానూ వీసీ ప్రొఫెసర్ ఐనుల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖులు పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ అశోక్ చక్రధర్, ఓటీటీ నటులు అమిత్ సియాల్, పైసల్ మాలిక్, మానురిషి చద్దా, జాతీయ అవార్డు గ్రహీత, కూచిపూడి నృత్యకారిణి యామినీరెడ్డి, అనేక మంది నిష్ణాతులైన కళాకారులు ఒకే వేదికపై మెరిసి సందడి చేశారు. కార్యక్రమంలో ప్రఖ్యాత శాస్త్రవేత్త, ప్రొఫెసర్ సయ్యద్ ఈ హస్నైన్, తెలంగాణ కస్టమ్స్, జీఎస్టీ ప్రధాన కమిషనర్ సందీప్ ప్రకాశ్, ఆదాయపు శాఖ ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్ మితాలి మధుమిత, తదితరులు పాల్గొన్నారు.

మానూలో జష్న్ -ఏ-ఆదాబ్ కల్చరల్ కార్వాన్ విరాసత్‌లో కళాకారుల సందడి

ఎస్టీ వర్గీకరణలో ఆదివాసీలకు ప్రాధాన్యమివ్వాలి

మాజీ ఎంపీ సోయం బాబురావు

సమావేశంలో మాట్లాడుతున్న సోయం బాబురావు

ఖైరతాబాద్, ఆగస్టు 4: సుప్రీం కోర్టు వర్గీకరణ తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఎస్టీలనూ వర్గీకరించి ఆదివాసీలకు ప్రాధాన్యత నివ్వాలని మాజీ ఎంపీ సోయం బాబురావు అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో 1950లో రాజ్యాంగం గుర్తించిన ఆదివాసీలు నేటికీ పేదరికంలోనే మగ్గుతున్నారన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుకు గురయ్యారని, బీసీ జాబితాలో ఉన్న కొన్ని సంచార జాతులను ఎస్టీ జాబితాలో చేర్చడం కారణంగానే ఆదివాసీలకు ఆదరణ లేకుంగా పోయిందన్నారు. 1976లో ఆదివాసీలకు 4 శాతం రిజర్వేషన్లు ఉండేదని, అయితే, సంచార జాతులతో 2 శాతం కలపడంతో తాము నష్టపోయామన్నారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా లంబాడ గిరిజనులు 12 శాతం రిజర్వేషన్లు అడుగుతున్నారని, అందులో జనాభా ప్రకారం, కనీసం 9 శాతం ఆదివాసీలకే రావాలని, కాని, ఆ ఫలాలను ఇతరులు అనుభవించే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో గణన జరిపి ఆదివాసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ సందీప్, డాక్టర్ లక్ష్మినారాయణ, గుమ్మడి సుధీర్, శశి ప్రియా, రాంమలింగయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి

ఎంఏ, యూడీ, ఎన్ఐయూఎం డైరెక్టర్ జనరల్ దాన కిశోర్

మాదాపూర్, ఆగస్టు 4: దేశంలో అత్యంత అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని ఎంఏ, యూడీ, ఎన్ఐయూఎం డైరెక్టర్ జనరల్ దాన కిశోర్ అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షోకు క్రెడాయ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, క్రెడాయ్ హైదరాబాద్ ఎలెక్ట్ అధ్యక్షుడు జైదీప్ రెడ్డి, క్రెడాయ్ జనరల్ సెక్రటరీ బి.జగన్నాథ్‌రావులతో కలిసి కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి తెలంగాణ అభివృద్ధికి విలువైన ప్రాజెక్టులను మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. ఎంఏయూడీ కొరకు రూ.6వేల కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించినట్టు తెలిపారు. నగరానికి రవాణా ప్రణాళికతో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, నగరం యొక్క డిజిటలైజేషన్, వేగవంతమైన అభివృద్ధిని నిర్ధారించడానికి అనువుగా ఉందన్నారు. నగరంలోని గృహ కొనుగోలుదారులకు ధీమ్ ప్రాపర్టీ షోలో ఒకటవదని క్రెడాయ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రెరా రిజిస్టర్డ్ ప్రాజెక్టులను సభ్యుల డెవలపర్ల నుంచి మాత్రమే అనుమతినిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానం గృహ వినియోదారులను విశ్వాసాన్ని పొందడంలో సహాయపడనుందన్నారు. ప్రాపర్టీ షో అనేది కేవలం ఆస్తులను అన్వేషించడమే కాదని, హైదరాబాద్ ఆస్తిని వృద్ధి చేయడంలో పెట్టుబడిని పెట్టడమని అన్నారు. ప్రపంచంలోనే హైదరాబాద్ 65సంపన్న నగరాల్లో ఒకటని అన్నారు. క్రెడాయ్ చివరి రోజు ప్రదర్శనలో మొత్తం 30వేలకు పైగా సందర్శకులు విచ్చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

రోజు రోజుకు వీధి కుక్కుల వీర విహారం భయానకంగా మారింది. ఏ వీధిలో చూసినా కుక్కల దండు మెండుగా ఉంటున్నది. వీధులలో ఎక్కడ శునక రాజాలు, వాటి స్వైర విహారం కనిపించినా స్థానికులు, చిన్న పిల్లలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. అయితే, ఆదివారం మణికొండ జాగీర్‌లో స్కూటీపై వెళ్తున్న ఓ తల్లీ పిల్ల వంక వీధి కుక్క తదేకంగా చూడటం వారిని ఆందోళనకు గురి చేసింది. శునకాల పట్ల జాగ్రత్తగా ఉందాం.

గోల్కొండ కోటలో బోనాలు ముగింపునకు రాగా, ముగింపు హారతి బోనాన్ని సమర్పించే రోజు మొట్ట మొదటిసారి నాట్య హారతి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని వసుమతి వేదం ఆర్ట్స్ శిష్యులచే నిర్వహించారు. కళాకారులు జగదాంబికా ఎల్లమ్మ వారికి ప్రత్యేకంగా 355 మెట్లపై కూచిపూడి, పేరిణి నృత్యాలను పలు భంగిమలలో హావభావాలు ఒలికిస్తూ భక్తి శ్రద్ధలతో నివేదించారు. ఈ కార్యక్రమాన్ని గురు వసుమతి ఆధ్వర్యంలో శిష్యులు భక్తి రసాన్ని, ఆధ్యాత్మికత మొదలైన అంశాలను ప్రదర్శించారు.

స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే వర్గీకరణ

ఖైరతాబాద్, ఆగస్టు 4: దళితులను విభజించి పాలించాలన్న స్వార్థ రాజకీయాల ప్రయోజనాల కోసమే వర్గీకరణ అంశాన్ని ముందుకు తీసుకువచ్చారని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి స్పష్టం చేసింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ సర్వయ్య, కో చైర్మన్లు జి.చెన్నయ్య, చెరుకు రాంచందర్‌లు మాట్లాడుతూ భారతదేశంలో దళితులను విభజించి పాలించాలన్న దమన నీతితోనే వర్గీకరణ అంశాన్ని ముందుకు తీసుకువచ్చారన్నారు. సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును తాము స్వాగతించడం లేదన్నారు. ఇందులో పూర్తిగా రాజకీయ పరమైన ఒత్తిళ్లు పనిచేశాయని ఆరోపించారు. సుప్రీం కోర్టు ఈ తీర్పును పునః సమీక్షించాలని ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. వర్గీకరణపై తీర్పు పూర్తి స్తాయిలో వెలువడకముందే తెలంగాణ అసెంబ్లీలో చర్చ పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. వర్గీకరణను దేశంలోనే తొలి సారిగా తామే అమలు చేస్తామని, ఉద్యోగాల నోటిఫికేషన్లలో దీనిని చేరుస్తామని, త్వరలోనే ఆర్డినెన్స్ తీసువస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం బాధాకరమన్నారు. వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 5న రాష్ట్ర వ